ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 03.07.2025 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో ప్రమాద ఘటనపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిపుణుల కమిటీ నియమించిది.

2. రాష్ట్రంలోని ఆర్ అండ్ బీ పంచాయతీరాజ్ రహదారులను 29 వేల కోట్ల రూపాయలతో విస్తరిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పారు.

3. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ ను తీసుకురావడానికి బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తానని బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు చెప్పారు.

4. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతూ , ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని రెవెన్యూ , గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పారు.

**సిగాచీ-కమిటీ**

సంగారెడ్డి జిల్లా , పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో ప్రమాదంపై విచారణకు ప్రభుత్వం నిపుణుల కమిటీ నియమించిది. నెల రోజుల్లో సమగ్ర నివేదిక అందచేయాలని కమిటీకి సూచించింది. ఆ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. చెన్నైలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) శాస్త్రవేత్త డాక్టర్ బి.వెంకటేశ్వరరావు ఈ కమిటీకి నేతృత్వం వహిస్తున్నారు. కాగా , నిపుణుల బృందం ఈరోజు ఘటనా స్థలం పరిశీలిస్తుంది. ఈ ప్రమాదంలో 40 మంది మరణించినట్లు ఆ సంస్థ గుర్తించిందని కలెక్టర్ పి. ప్రావిణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రమాద సమయంలో పరిశ్రమలో

143 మంది ఉద్యోగులు ఉన్నారని , ఇప్పటి వరకు అందిన లెక్కల ప్రకారం 40 మంది మరణించగా, 35 మంది కార్మికులు గాయపడ్డారని పేర్కొన్నారు. మృతుల్లో ఇప్పటి వరకు 18 మందిని గుర్తించి, మృతదేహాలను బంధువులకు అప్పగించినట్లు, మృతుల కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున, గాయపడిన 50 వేల రూపాయల చొప్పున తాత్కాలిక అందచేసినట్లు వివరించారు. సహాయ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని , ఒడిశా, బీహార్ రాష్ట్రాల అధికారులు సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని కలెక్టర్ తెలిపారు.

**డెస్క్/పీటీసీ, సంగారెడ్డి**

**నల్గొండ - మంత్రి కోమటిరెడ్డి**

రాష్ట్రంలోని ఆర్ అండ్ బీ రహదారులు, పంచాయతీ రాజ్ రహదారులను 29 వేల కోట్ల రూపాయలతో విస్తరిస్తామని మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి చెప్పారు. రహదారులు, భవనాల శాఖ ఆధ్వర్యంలో తొలి దశలో మూడు వేల కోట్లతో చేపట్టే రహదారి పనులను పది ప్యాకేజీలుగా విభజి స్తామని, వచ్చే నెలలో టెండర్లు ఖరారు చేస్తామని ఆయన చెప్పారు. నల్గొండలో రహదారులు, భవనాల శాఖ ఎస్ఈ కార్యాలయ భవన సముదాయాన్ని ఆయన ఈ రోజు ప్రారంభించారు. రహదారుల అభివృద్ధిలో భాగంగా నల్గొండ జిల్లాకు ఇప్పటికే 12 వేల కోట్ల రూపాయలు ఇచ్చామనీ, అవసరమైతే మరిన్ని నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**పీటీసీ/నల్గొండ**

**బిజెపి రామచందర్ రావు**

తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ ను తీసుకురావడానికి బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తామని బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు చెప్పారు. పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన ఆయన ఈరోజు ఆకాశవాణితో మాట్లాడుతూ...

ప్రధానమంత్రి నరేంద్రమోదీ విధానాలను తెలంగాణ వ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకువెళ్లి సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదాన్ని ముందుకు తీసుకువెళ్తామని తెలిపారు.

**సౌండ్ బైట్**

కేంద్ర ప్రభుత్వ నిధులతో అమలవుతున్న పథకాలను పేద ప్రజలకు చేరువగా తీసుకువెళ్లడానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. పార్టీలో కార్యకర్త నుంచి నాయకుల వరకు అందరినీ కుల, మతాలకు అతీతంగా కలుపుకుని పోతానని స్పష్టం చేశారు. కార్యకర్తల నుంచి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎదిగిన తన అనుభవం పార్టీ పటిష్టతకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని , వచ్చే ఎన్నికల్లో బీజెపి అధికారంలోకి వస్తుందని రామచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు.

**సౌండ్ బైట్**

**ఎం.ఎస్.ఎం**

**సీఎం సమీక్ష**

రాష్ట్రంలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో బాల బాలికలకు ఒక్కొక్కటి వంతున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నెలకొల్పుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ఇందుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని , పాఠశాలల నిర్మాణ పనులను వేగవంతం చేసి , పనుల పురోగతిపై ప్రతి వారం నివేదిక అందచేయాలని అధికారులను ఆదేశించారు.

**డెస్క్**

**యూరియా-తుమ్మల**

వర్షాకాలం ప్రారంభమై అవసరాల మేరకు యూరియా అందుబాటులో లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరుతూ కేంద్ర ఎరువులు , రసాయన శాఖ మంత్రి జేపీ నడ్డా, మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు మరోసారి లేఖలు రాశారు.

**డెస్క్**

**BREAK....**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**ఏఐ వర్సిటీ**

రాష్ట్రంలో రెండేళ్ళలో రెండు లక్షల మంది యువత కృత్రిమ మేధా నిపుణులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని , అందుకోసం అంతర్జాతీ ప్రమాణాలతో విశ్వవిద్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు చెప్పారు. తెలంగాణ డేటా ఎక్స్చేంజ్ ని ఆయన నిన్న ప్రారంభించారు. ఈ డేటా ఎక్స్చేంజ్ దేశంలోనే మొదటిదని తెలిపారు. కృత్రిమ మేధ - ఏఐ - కొత్త అవకాశాలను సృష్టించి మానవ వికాసానికి దోహద పడుతుందని అన్నారు.

**డెస్క్**

**మాదక ద్రవ్యాలు – నల్గొండ**

మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల గురించి సూర్యాపేట జిల్లాలోని పలు గ్రామాలు , ప్రధాన కూడళ్ల వద్ద పోలీసులు సాంస్కృతిక కళాకారులతో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారు. మత్తు పదార్థాలను ఏ రూపంలో తీసుకున్న శరీరానికి హాని కలిగిస్తున్నాయని చెబుతున్నారు. జిల్లా కళాజాత ఇంచార్జ్ ఎల్లయ్య ఆకాశవాణితో మాట్లాడుతూ....

<u>**బైట్ ... ఎల్లయ్య**</u>

పిటిసి, నల్గొండ

**పొంగులేటి**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతూ , ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పారు. ప్రతి గ్రామంలో అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని తెలిపారు. రానున్న మూడున్నర ఏళ్లలో మరో మూడు విడతల్లో ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని చెప్పారు. ఖమ్మం జిల్లా ,

రఘునాథపాలెం మండలంలో ఆయన ఈరోజు పర్యటించారు. పొన్నేకల్లు నుంచి నర్సింహాపురం మీదుగా పొన్నేకల్లు 2.53 కోట్ల రూపాయలతో నిర్మించే బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఆధునీకరించిన పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత ప్రభుత్వం రైతుకు పెట్టుబడి సాయం కింద ఎకరానికి 10 వేల రూపాయలు ఇవ్వగా, తమ ప్రభుత్వం 12 వేలకు పెంచిందని చెప్పారు.
పిటిసి, ఖమ్మం

**ఇందిరమ్మ ఇళ్లు**

రాష్ట్రంలో అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని , అదే సమయంలో అనర్హులని నిర్ధారణ అయితే కేటాయించిన ఇళ్లు కూడా రద్దవుతాయన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. లబ్ధిదారుల్లో అనర్హులు ఉన్నట్లు తేలితే ఇళ్ల నిర్మాణం ప్రారంభయమైనప్పటికీ రద్దు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. నిన్న సచివాలయం నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ మంత్రి... ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి చట్టాలను సమర్థంగా అమలు చేసే బాధ్యత కలెక్టర్లదేనని అన్నారు.
**డెస్క్**

**వాతావరణం**

రాష్ట్రంలో ఈ నెలలో వర్షపాతం సాధారణ కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. దేశ వ్యాప్తంగా కూడా సగటు వర్షపాతం సాధారణం కంటే అధికంగా నమోదు కావచ్చన పేర్కొంది. కాగా , రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు చురగ్గా ఉన్నాయని, రేపు, ఎల్లుండి అక్కడక్కడ తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాష్ట్రంలో నిన్న సగటు వర్షపాతం రెండు సెంటీ మీటర్లుగా నమోదైంది.

**డెస్క్**

**జలాశయాలు-వరద నీరు**

కృష్ణానది ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాల కారణంగా శ్రీశైలం , నాగార్జున సాగర్ జలాశయాలకు నీరు చేరుతోంది. జూరాల ప్రాజెక్టు నుంచి శ్రీశైలం రిజర్వాయర్ కు 63 వేలకు పైగా క్యూసెక్కుల నీరు చేరుతోంది. అక్కడి కుడి , ఎడమ గట్లలో విద్యుదుత్పత్తి ద్వారా అదే స్థాయిలో నీరు నాగార్జునసాగర్ కు విడుదల అవుతోంది.

**డెస్క్**

**END:**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.